చేతిలో ఇమిడేది.. సరళంగా ఉండేది

గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం
సైన్స్ అండ్ టెక్నాలజీ

అనువర్తిత సమాచార పరిజ్ఞానం

బ్లూటూత్
- బ్లూటూత్ తక్కువ దూరంలో పని చేసే వైర్‌లెస్ టెక్నాలజీ
- 10 మీ. లేదా 32 అడుగుల మధ్య పని చేస్తుంది.
- కీబోర్డులు, మౌస్‌లు, డిజిటల్ కెమెరాల్లో, మొబైల్ ఫోన్‌లలో వాడుకోవచ్చు.
- డేటాను ఒక చోట నుంచి ఇంకొక చోటుకు పంపించడానికి ఉపయోగపడుతుంది.

వై-ఫై
- వై-ఫై అనేది వైర్‌లెస్ సౌకర్యం
- దీన్ని నెట్ ఆపరేటర్ వైర్‌లెస్ ద్వారా సిగ్నల్ అందించడాన్ని వైఫై అంటారు. ఇది ఏ ప్రదేశంలోనైనా తన పరిధిలో పని చేస్తుంది.

లై-ఫై
- లై-ఫై అంటే లైట్ ఫిడిలిటీ అని అర్థం. వైర్‌లెస్ కమ్యూనికేషన్ టెక్నాలజీలో కాంతి ద్వారా సమాచారాన్ని రెండు డివైజ్‌ల మధ్య బదిలీ చేయడానికి ఉపయోగిస్తారు. వైఫై కంటే శక్తిమంతంగా పని చేస్తుంది.

వై-మాక్స్ టెక్నాలజీ
- ఇది కొత్త వైర్‌లెస్ టెక్నాలజీ
- అత్యధిక వేగంగా ఇంటర్‌నెట్ సర్వీస్‌ను గ్రామీణ ప్రాంతాలకు అందించడానికి ఉపయోగిస్తున్నారు.
- కేబుల్ వైర్ లేకుండా వైర్‌లెస్ సేవల ద్వారా ఇంటర్నెట్ వాడవచ్చు.

బయోమెట్రిక్
- గ్రీకు పదాలైన బయో అంటే జీవితం, మెట్రిక్ అంటే కొలత అని అర్థం.
- ఇది మానవ జీవితానికి సంబంధించిన లేదా ప్రవర్తనకు సంబంధించిన చేతి వేళ్ల గుర్తులు, ఐరిష్, ముఖ కవలికలు, చేతిగుర్తులు గుర్తించడానికి ఈ పద్ధతి వినియోగంలో ఉంది.

యూఆర్ఎల్ (యునిఫామ్ లిసోర్స్ లొకేటర్)
- వరల్డ్ వైడ్ వెబ్‌సైట్‌లో పేర్లు, అడ్రస్‌లు ఏ సైట్ల లోనైనా చూసుకోవచ్చు. ఇది ప్రపంచ మొత్తంలో అడ్రస్‌లు పొందుపర్చినవి తిరిగి పొందే వీలుంటుంది.

రోబోటిక్స్
- ఈ పేరును మొదటిసారి ఉపయోగించినది 1941లో ఇసాక్ అసిమోవ్.
- రోబో ఆటోమోటిక్ ఆపరేట్ చేయబడి ఉంటాయి.
- మొదటిసారి 1954లో డిజిటల్ ఆపరేట్ చేయబడింది.
- Monoid Robot: ఇది మనిషి శరీర ఆకృతిలో చేసి ఉంటుంది. ఇది తనంతట తానే మార్చుకొని వెళ్లగలుగుతుంది.
- Domestic Robot: ఈ రోబో ఉపయోగం ఇంటిలో కలిగి ఉంటుంది.
- Personal Robot: దీన్ని ఎలా కావాలంటే అలా ఉపయోగించుకోవచ్చు. వీటిని సులభంగా వాడుకోవచ్చు.

ఏటీఎం
- ఇది కంప్యూటర్ ఆధారిత పరికరం
- దీనిలో వినియోగదారులు డబ్బులు తీసుకోవచ్చు, ఖాతాలో ఉన్న నగదు వివరాలను సరి చూసుకోవచ్చు.

ఏఎస్‌సీఐఐ (అమెరికన్ స్టాండర్డ్ కోడ్ ఫర్ ఇన్ఫర్మేషన్ ఇంటర్‌చేంజ్)
- ఇది ప్రపంచానికి సంబంధించిన కోడ్ నెంబర్లు, కంప్యూటర్‌లో ఉపయోగించే లాటిన్ అక్షరాలను, ఫంక్షనల్ గుర్తించవచ్చు.
- ఇప్పటివరకు 128 ఏఎస్‌సీఐఐ కోడ్స్‌ను 7 బైనరీ నంబర్‌తో గుర్తించారు.

బ్రౌజర్
- ఇది ఒక సాఫ్ట్‌వేర్. వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేయడానికి ఉపయోగిస్తారు.
- దీని ఉపయోగం ఇంటర్‌నెట్ ఉపయోగాలు ఎన్నో రకాలుగా తెలుసుకోవచ్చు.

సీఏడీ (కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్)
- దీన్ని ఆర్కిటెక్చర్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఏరోనాటికల్‌లో ఉపయోగించవచ్చు.

సీడీఎంఏ (కోడ్ డివిజన్ మల్టిపుల్ యాక్సెస్)
- వైర్‌లెస్ డేటా, వాయిస్ కమ్యూనికేషన్ ప్రొటోకాల్‌గా వినియోగిస్తున్నారు.
- ఇది సెల్‌ఫోన్ నెట్‌వర్క్‌లో ఉపయోగిస్తున్నారు.

కుకీ (Cookie)
- వెబ్‌బ్రౌజర్ డైరెక్టరీలో ఉండే ఫైలే ఈ కుకీ వెబ్ సైట్స్.
- ఎప్పుడు వైబ్‌సైట్‌ను దర్శించింది, ఏ వెబ్ పేజీలను చూసిన విషయాలు ఈ ఫైల్‌లో నిల్వ ఉంటాయి.

HTML
- వెబ్ పేజీలను తయారు చేయడానికి ఉపయోగించే లాంగ్వేజీనే Hyper Text Markup Language అంటారు.
- IRC-ఇంటర్నెట్‌పై ఇతరులతో సంభాషించడానికి వీలు కల్పించే సదుపాయాన్ని ఇంటర్నెట్ రిలేచాట్ అంటారు.

డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ
- వరల్డ్ వైడ్ వెబ్ కన్సార్టియమ్‌కు సంక్షిప్త రూపం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. స్విట్జర్లాండ్‌లో ఉండే ఈ సంస్థ వెబ్ డెవలప్‌మెంట్‌ను పర్యవేక్షిస్తుంది.

అగ్‌మార్క్ నెట్ (Agmark Net)
- దేశంలోని ముఖ్యమైన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీలు, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ బోర్డులు, Directorate of Marketing and Inspection (DMI) ప్రాంతీయ కేంద్రాలన్నింటిని అనుసంధానించే Information System Network ను అగ్‌మార్క్ నెట్ అంటారు.

మౌస్
- తోకలాంటి వైర్‌తో చిన్నగా ఎలుకలా కనిపించడం వల్లే మౌస్‌కు ఆ పేరు వచ్చింది.
- కంప్యూటర్‌కు ఆదేశాలు పంపేందుకు కీబోర్డు నంతా గుర్తు పెట్టుకోవడం, అందులోనూ రెండేసి మూడేసి 'కీ'లు కలిపి చేసే పనుల్ని జ్ఞాపకం పెట్టుకోవడం కష్టమనిపించే వారికి మౌస్ ఒక మంచి ఆప్షన్.

జాయ్‌స్టిక్
- యాంత్రిక కదలికలను సులభతరం చేయడానికి ట్రాకింగ్ బాల్‌కు అంటి ఉండే ఒక చిన్న వర్టికల్ పుల్లను జాయ్‌స్టిక్ అంటారు.

కంప్యూటర్ వైరస్
- వైరస్ సోకినప్పుడు మనిషి వ్యాధిగ్రస్థుడైనట్లే వైరస్ ప్రోగ్రామ్ కంప్యూటర్లలో ప్రవేశించినప్పుడు అవి సరిగా పని చేయకపోవడమో, ఊహించని రీతిలో పని చేయడమో లేదా అసలు పూర్తిగా పని చేయకపోవడమో జరుగుతుంది.
- మనుషులకు సోకే వైరస్‌లు గాలి నీరు లేదా స్పర్శ ద్వారా వ్యాప్తి చెందుతాయి.
- వైరస్ ప్రోగ్రామ్‌లు వ్యాప్తి చెందే విధానం కూడా చాలా వరకు ఇదేవిధంగా ఉండటం వల్ల వాటిని వైరస్ అంటారు.
- ప్రపంచ వ్యాప్తంగా మొబైల్ ఫోన్‌లలో మూడు రకాల సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నారు. అవి CDMA, GSM, FDMA.

GSM (Global System for Mobile communication)
- ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని యూరోపియన్ కంపెనీ అభివృద్ధి పరిచింది.
- దేశంలో 1994లో మొబైల్ టెలిఫోన్‌ను ప్రవేశ పెట్టిన సమయంలో జీఎస్ఎం టెక్నాలజీ ప్రపంచ వ్యాప్తంగా వినియోగంలో ఉంది.
- జీఎస్ఎం టెక్నాలజీ ద్వారా ఒకే నంబర్ గల ఫోన్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఉపయోగించుకొనే అవకాశం ఉంది.

CDMA (Code Division Multiple Access)
- సాంకేతిక పరిజ్ఞానాన్ని అమెరికాకు చెందిన క్వాల్‌కమ్ సంస్థ అభివృద్ధి పరిచింది.

రోబోటిక్స్
- మానవ ప్రమేయం, దిశా నిర్దేశంతో సంబంధం లేకుండా మెషిన్లు లేదా 'రోబోట్స్' నిర్దిష్టమైన పనులను చేయడానికి ప్రోగ్రామింగ్ చేస్తే అటువంటి వాటిని రోబోట్స్ గాను, వీటిని అధ్యయనం చేసే శాస్త్రాన్ని రోబోటిక్స్ గాను వ్యవహరిస్తారు.

ఫైబర్ ఆప్టిక్స్
- అధిక స్వచ్ఛత గలిగిన ఒక పల్చని గాజుముక్క కాంతి తరంగాలను ఉపయోగించడం ద్వారా సంకేతాలను పంపితే అటువంటి దాన్ని ఆప్టికల్ ఫైబర్ అంటారు.

వర్చువల్ రియాలిటీ
- లేనటువంటి అంశాలను ఉన్నట్లుగా ఇంటర్నెట్‌లో 3ఈ పద్ధతిలో తయారు చేసుకొంటారు.

E-Commerce
- ఇంటర్నెట్ ద్వారా వాణిజ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు.

B2B (Business to Business)
B2C (Business to Consumer)
DVD (Digital Versatile Disk)
- ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన, వేగవంతమైన కంప్యూటర్. దీన్ని IBM సంస్థ తయారు చేసింది.

ప్రపంచపు తొలి జీవ కంప్యూటర్
- ఇజ్రాయెల్, అమెరికాకు చెందిన శాస్త్రజ్ఞులు బంగారపు పూతపూసిన 'చిప్'పై డీఎన్ఏ మాలిక్యూస్ ఎంజైమ్‌లను ఉపయోగించి ఈ కంప్యూటర్‌ను తయారు చేశారు.

Chat GPT
- శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఓపెన్ ఏఐ సంస్థ కృత్రిమ మేధతో తయారు చేసిన సాఫ్ట్‌వేర్, జనరేటివ్ ప్రిట్రైన్డ్ ట్రాన్స్‌ఫార్మర్ (జీపీటీ) మనుషుల మాదిరిగా రాత రూపంలో ఆవిష్కరించడం, అనువాదాలు, సమాధానాలు సమకూరుస్తుంది.

చిరు కంప్యూటర్ 'భరత సింప్యూటర్'
- భారత చిరు కంప్యూటర్లయిన సింప్యూటర్ల ప్రయోగాత్మక ఉత్పత్తి ప్రారంభమయ్యింది.
- చేతిలో ఇమిడే అంత చిన్నదిగా, సరళంగా ఉన్న కంప్యూటర్‌నే 'సింప్యూటర్'గా పిలుస్తున్నారు.
- ఈ సింప్యూటర్‌లను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఎన్‌కోర్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి.

సూపర్ కంప్యూటర్
- సూపర్ కంప్యూటర్‌ను సిమోర్ క్రే అనే శాస్త్రవేత్త కనుగొన్నారు.
- సూపర్ కంప్యూటర్‌ను ప్రమాణ పదంగా చెప్పవచ్చు.
- మొదటి సూపర్ కంప్యూటర్ సీడీసీ-6600 (కంట్రోల్ డాటా కార్పొరేషన్-6600) 1964లో రూపొందించారు.

ఉపయోగాలు
- అంతరిక్ష రంగం (విశ్వం ఏర్పడిన విధానం, కదలికలు) గురించి ఉపయోగిస్తున్నారు. ఈ పద్ధతి అధ్యయనశాస్త్రాన్ని కాస్మాలజీ అంటారు.
- SAGA-220ను ఇండియా ప్రవేశపెట్టింది.

పరిశోధన, అభివృద్ధి రంగం
- హిగ్స్, బోస్ కణాల గురించి తెలుసుకోవడానికి సూపర్ కంప్యూటర్ ఉపయోగపడింది.
- సహజ వనరుల ఉనికిని తెలుసుకోవడానికి సూపర్ కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నాం. (పెట్రోలు, బొగ్గు, ఖనిజాలు)
- చట్టాలు, నియమాలు పొందుపరచడానికి ఉపయోగపడుతుంది.
- ఆటోమొబైల్ రంగంలో అనేక రకాల వాహనాల డిజైన్ చేయడానికి వాడుతున్నారు.
- ఇంధన, వాణిజ్య, మార్కెట్ రంగాల్లోనూ సూపర్ కంప్యూర్లను ఉపయోగిస్తున్నారు.
- అణు రియాక్టర్లలో గొలుసు చర్యను సమర్థవంతంగా నియంత్రించడానికి, విద్యను బోధించడానికి, రీసెర్చ్ స్కాలర్స్ సమాచారం వివరించడానికి ఉపయోగిస్తున్నాం.

భారత్‌లో
- సూపర్ కంప్యూటర్ సంస్థలు

1. పరమ్ C-CAC (మహారాష్ట్ర-పుణె)
- PARAM-8000, PARAM-8600, PARAM-9000,
- PARAM-10000. దీన్ని పరమ్ అనంత్ అంటారు. మెమరీ కెపాసిటీ అనంతం. దీన్ని వాణిజ్య స్థాయిలో జర్మనీ, రష్యా, ఫిలిప్పీన్స్ దేశాలు ఎగుమతి చేసుకొంటున్నాయి.
- పరమ్ పద్మ అనే దాన్ని ఏర్పాటు చేసి దక్షిణ దేశం పరిస్థితి తెలుసుకుంటున్నారు.
- పరమ్ YUVA-2 ను 2013, ఫిబ్రవరిలో పుణెలో ఆవిష్కరించారు.

2. PACE (Processor for Aero dynamics Computation, Evolution)
- దీనికి మరో పేరు 'అనురాగ్' (ANURAG-Advanced Numerical Research Analysis Group)
- హైదరాబాద్‌లోని డీఆర్‌డీవోలో రూపొందించారు.

3. ANUPAM or BPPL (Bark Parallel Processing System)
- దీన్ని ముంబయిలోని బాబా ఆటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో రూపొందించారు.

4. ANNAPURNA
- చెన్నైలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్స్‌లో తయారుచేశారు.
- భారత అణుశక్తి విభాగంలో ఒక విద్యా సంస్థ

5. SAGA-220
- VSSO తయారు చేశారు.
- సామర్థ్యం 200 టెరాఫ్లాప్స్
- ఎరోనాటికల్ సైన్స్‌లో ఉపయోగిస్తున్నారు.

జుఝా (ప్రైవేట్ సూపర్ కంప్యూటర్)
- దీన్ని టాటా వారు మహారాష్ట్రలో 2006లో ఏర్పాటు చేశారు. Computational Research Laboratories ఒక విభాగంలో ఏర్పాటు చేశారు.
- చమురు నిల్వలను, టాటా ఆటోమొబైల్ వాహనాల డిజైన్ చేయడానికి ఉపయోగిస్తున్నారు.
- 2008-10 మధ్యలో ప్రపంచంలో 4వ స్థానంలో నిలిచింది.

వేగవంతమైన కంప్యూటర్లు
- **టైటాన్:** యూఎస్ఏలో క్రే సంస్థ రూపొందించింది. ఇది మొదటి స్థానంలో ఉంది.
- **సిక్వోయా:** ఐబీఎం (యూఎస్ఏ) రూపొందించింది. ఐబీఎం రూపొందించే కంప్యూటర్‌ను 'బ్లూజీన్' అని పిలుస్తారు. ఇది రెండో స్థానంలో ఉంది.
- మూడో స్థానంలో ఉన్న K కంప్యూటర్‌ను జపాన్ దేశం తయారు చేసింది.
- 8వ స్థానంలో ఉన్న 'తియాన్హే'ను చైనా ఏర్పాటు చేసింది.
- భారత్‌లో 'ఆకాశ్ టాబ్లెట్'ని రూపొందించారు.
- సింప్లేర్ అనే శాస్త్రవేత్త ల్యాప్‌టాప్‌ను రూపొందించారు.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

శ్యామా ప్రసాద్ పోర్టులో...

కోల్‌కతాలోని శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోర్టులో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 9
- **పోస్టులు:** క్యాబిన్ అసిస్టెంట్, పాయింట్స్ మెన్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 4
- **వెబ్‌సైట్:** https://smp.smportkolkata.in

ఐఐఎఫ్‌సీఎల్‌లో...

ఇండియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** గ్రేడ్ బీ మేనేజర్
- **అర్హతలు:** సంబంధిత విభాగంలో పీజీతో పాటు అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 1
- **వెబ్‌సైట్:** https://iifcl.in

ఎగ్జిక్యూటివ్ ట్రెయినీలు...

నార్త్ ఈస్టర్న్ ఎలక్ట్రికల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 29
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ, అసిస్టెంట్ కంపెనీ సెక్రటరీ
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, హెచ్ఆర్, లా, ఐటీ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** www.neepco.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ : తెలంగాణ ఉద్యమ చరిత్ర, జనరల్ నాలెడ్జ్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

ప్రపంచంలో ఎత్తయిన ఎవరెస్ట్ శిఖర ప్రాచీన నామం ?

గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్

భారతదేశం- నైసర్గిక స్వరూపాలు

1. కింది ప్రతిపాదనల్లో సరైనది గుర్తించండి.
ఎ. భారతదేశానికి ఉత్తరాన ఉన్న హిమాలయాలు ప్రపంచంలో ఉన్న ముడత పర్వతాల్లో చివరిగా ఏర్పడ్డాయి. కావున వీటిని నవీన, ముడత పర్వతాలుగా పేర్కొంటారు
బి. హిమాలయాలు టెథిస్ సముద్ర అడుగు తలంలోని అవక్షేపిత శిలలు, ముడతలు పడటం వల్ల టెర్షియరీ యుగంలో ఆవిర్భవించాయి
సి. నాటి అంగర లేదా లారెన్షియా భూమిలో గ్రీన్‌లాండ్, రష్యా, ఐరోపా, ఆసియా ప్రాంతాలు ఉద్భవించాయి
డి. భారత ద్వీపకల్ప భాగం గోండ్వానా భూమిలో అంతర్భాగంగా ఉంది
1) ఎ, బి, డి 2) బి, సి
3) ఎ, డి 4) ఎ, బి, సి, డి

2. కింది వాటిలో సరైనది గుర్తించండి.
ప్రతిపాదన (ఎ) : యురేషియా పలక భారత ద్వీపకల్ప పలకతో ఢీ కొనడం వల్ల హిమాలయాలు ఏర్పడ్డాయి
ప్రతిపాదన (బి) : హిమాలయాలు జమ్మూకశ్మీర్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్ వరకు సహజసిద్ధ సరిహద్దుగా, విస్తరించి ఉన్నాయి
ప్రతిపాదన (సి) : నాటి గోండ్వానా భూభాగం నుంచి దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా మాత్రమే ఆవిర్భవించాయి
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

3. కింది వాటిలో సరికానివి గుర్తించండి.
ఎ. దేశానికి ఉత్తరాన ఉన్న హిమాలయాలు అవిచ్ఛిన్న సమాంతర శ్రేణులుగా సింధూనది లోయ నుంచి బ్రహ్మపుత్ర నదుల గార్జ్‌ల మధ్య విస్తరించాయి
బి. ఇవి జమ్మూకశ్మీర్‌లోని నంగాపర్బత్ శిఖరం నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లోని నామ్చాబారువా శిఖరాల మధ్య 2400 కి.మీ పొడవు విస్తరించి ఉన్నాయి
సి. హిమాలయాలు ట్రాన్స్ సైబీరియన్ ప్రాంతాల నుంచి వచ్చే అతి శీతల గాలుల నుంచి భారతదేశాన్ని రక్షిస్తున్నాయి

డి. దేశానికి ఉత్తరాన ఉన్న అతి తరుణ ముడత పర్వతాలు, ఆల్పైన్ అరణ్యాలకు, సతత హరిత అరణ్యాలకు, ఆకురాల్చు అరణ్యాలకు ప్రసిద్ధి
1) ఎ 2) బి
3) సి 4) డి

4. కింది వాటిలో సతతహరిత, శృంగాకారపు, బక్ అరణ్యాలకు, కఠినదారు అరణ్యాలకు ప్రసిద్ధి చెందినది?
1) హిమాద్రి హిమాలయాలు
2) శివాలిక్ హిమాలయాలు
3) హిమాచల్ హిమాలయాలు
4) పూర్వాంచల్ పర్వతాలు

5. జతపరచండి.
1. హిమాద్రి ఎ. ఎత్తయిన శిఖరాలు, హిమానీనదాలకు, సరోవరాలకు ప్రసిద్ధి
2. హిమాచల్ బి. వేసవి విడిదికి ప్రసిద్ధి
3. శివాలిక్ సి. మతసందర్శక ప్రాంతాలకు, 'చోసే'లకు ప్రసిద్ధి
1) 1-ఎ, 2-బి, 3-సి
2) 1-సి, 2-బి, 3-ఎ
3) 1-ఎ, 2-సి, 3-బి
4) 1-సి, 2-ఎ, 3-బి

6. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.
1) రోర్ ఆఫ్ సౌత్ ఇండియా - కర్ణాటక
2) హిమాచల్ పర్వతాలు - శివాలిక్ పర్వతాల మధ్య ద్వైర్వ్య లోయలు - డ్యూన్స్ ఉన్నాయి
3) ముంబయి - పుణెలను కలిపే కనుమ - థాల్ ఘాట్ కనుమ
4) బ్యాడ్ ల్యాండ్స్ అని పిలిచే ప్రాంతం - మాల్వా పీఠ భూమి

7. జతపరచండి.
1. పంజాబ్ హిమాలయాలు
ఎ. తీస్తా-దిహంగ్ నదుల మధ్య ఉన్నవి
2. కుమయున్ హిమాలయాలు
బి. కాళి-తీస్తా నదుల మధ్య ఉన్నాయి
3. నేపాల్ హిమాలయాలు
సి. సట్లెజ్ - కాళి నదుల మధ్య ఉన్నాయి
4. అసోం హిమాలయాలు
డి. సింధు-సట్లెజ్ నదుల మధ్య ఉన్నాయి
1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి

8. కింది వాటిలో సరైనది గుర్తించండి.
ఎ. ప్రపంచంలో అతి ఎత్తయిన పర్వత శిఖరాలు హిమాద్రి పర్వత శేణిలో విస్తరించి ఉన్నాయి. కానీ దట్టమైన అరణ్యాలు అభివృద్ధి చెందలేవు
బి. హిమాద్రి పర్వత శ్రేణి గ్రానైట్, సిస్ట్, నీన్ వంటి స్ఫటికాకార, రూపాంతర శిలతో ఏర్పడి, ఎల్లప్పుడూ మంచుతో కప్పి ఉండటంతో హిమాద్రి శ్రేణిలో పెద్ద వృక్షాలు పెరగలేదు
1) (ఎ) సరైనది
2) (ఎ) సరైనది, (ఎ) కి (బి) సరైన వివరణ
3) (బి) సరైనది
4) (ఎ), (బి) సరైనవి

9. కింది వాటిలో సరికానిది గుర్తించండి.
1) జోజిలా కనుమ - శ్రీనగర్ -లేహ్‌లను కలుపుతుంది
2) బుర్జిలా కనుమ - కశ్మీర్ లోయను - మధ్య ఆసియాతో కలుపుతుంది
3) హిమాలయాల్లో మొదట నిర్మించిన జల విద్యుత్ కేంద్రం - 'మండి' జలవిద్యుత్ కేంద్రం
4) పైవేవీ కావు

10. జతపరచండి.
1. కాంచన గంగా ఎ. సిక్కిం
2. ఎవరెస్ట్ బి. నేపాల్
3. గాడ్విన్ ఆస్టిన్ సి. పాక్ ఆక్రమిత కశ్మీర్
4. బద్రీనాథ్ డి. ఉత్తరాఖండ్
5. నంగాపర్బత్ ఇ. లడఖ్
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
2) 1-సి, 2-డి, 3-ఇ, 4-ఎ, 5-బి
3) 1-ఇ, 2-సి, 3-డి, 4-బి, 5-ఎ
4) 1-డి, 2-ఇ, 3-సి, 4-బి, 5-ఎ

11. ట్రాన్స్ హిమాలయాల్లో ఉన్న శ్రేణుల వరుసక్రమాన్ని కింది వాటిలో గుర్తించండి.
1) కారకోరం పర్వతశ్రేణి - జస్కార్ పర్వత శ్రేణి - కైలాస పర్వత శ్రేణి-లడఖ్ శ్రేణి
2) జస్కార్ శ్రేణి - కారకోరం శ్రేణి - కైలాస పర్వతశ్రేణి - లడఖ్ శ్రేణి
3) కైలాస పర్వత శ్రేణి - లడఖ్ శ్రేణి - కారకోరం శ్రేణి - జస్కార్ శ్రేణి
4) కారకోరం శ్రేణి - లడఖ్ పర్వత శ్రేణి - జస్కార్ పర్వత శ్రేణి - కైలాస పర్వత శ్రేణి

12. కింది వాటిలో సరైన ప్రతిపాదన గుర్తించండి.
ఎ. ప్రపంచంలో ఎత్తయిన పర్వత శిఖరం 'ఎవరెస్ట్' (8848-86 సెం.మీ) నేపాల్‌లో విస్తరించి ఉంది
బి. ఎవరెస్ట్ శిఖరం ప్రాచీన నామం 'పీక్-XV'
సి. నంగాదేవి మంచు క్షేత్రం నుంచి మిలాన్, పిండారీ హిమానీనద నదులు ప్రవహిస్తున్నాయి
డి. రెండు కొండలు పర్వత శిఖరాల మధ్య సహజంగా ఎర్పడిన రహదారిని 'కనుమ' అంటారు
1) ఎ, బి, సి, డి 2) బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, డి

13. జతపరచండి.
1. సాగరమాత ఎ. చైనా
2. కోమోలుంగ్మో బి. టిబెట్
3. చోమోలుంగ్మో సి. నేపాల్
4. ఖర్దుంగ్ లా కనుమ డి. లడఖ్
1) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
2) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

14. కింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.
ఎ. బుర్జిలా కనుమ కశ్మీర్ లోయను మధ్య ఆసియాను కలుపుతుంది
బి. ఖర్దుంగ్ లా కనుమ లడఖ్‌ను-సియాచిన్-లేహ్ అనే ప్రాంతాన్ని కలుపుతుంది
సి. 1 హిమాచల్‌ప్రదేశ్‌లోని సట్లెజ్ నది షిప్‌కి లా కనుమ నుంచి ప్రవహిస్తుంది
డి. 'జవహర్ టన్నెల్' 'నాథులా' కనుమలో అంతర్భాగంగా ఉంది
1) డి 2) ఎ
3) బి 4) సి

15. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.
1) ఉత్తరాఖండ్‌ను - టిబెట్‌తో కలిపే కనుమ - నిథిలా కనుమ
2) ఇండియా - చైనా - నేపాల్ మధ్య ట్రై జంక్షన్‌గా ఉంది లిపు లేక్ -కనుమ
3) చీనాబ్ నది జన్మస్థానం - రోహతంగ్ కనుమ
4) అరుణాచల్ ప్రదేశ్‌ని లోసాతో కలిపే కనుమ - బొంమడి లా కనుమ

16. సరైనది గుర్తించండి.
ప్రతిపాదన (ఎ) : షిప్‌కి లా కనుమ నుంచి ఇండియా - చైనా మధ్య ప్రధాన వాణిజ్య మార్గం ఉంది
ప్రతిపాదన (బి) : బాలాలాప్చా కనుమ నుంచి దేశంలో 2వ ఎత్తయిన జాతీయ రహదారి, హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి నుంచి లేహ్ వరకు నిర్మించారు
ప్రతిపాదన (సి) : థిహంగ్ కనుమ అరుణాచల్‌ప్రదేశ్‌ను మయన్మార్‌లోని మాండల్‌తో కలుపుతుంది
1) ఎ, సి 2) ఎ, బి, సి
3) ఎ, సి 4) బి, సి

17. కింది వాటిలో జతపరచండి.
1. గారో, ఖాసి జయంతియా కొండలు ఎ. మేఘాలయ
2. లుషాయి కొండలు బి. మిజోరం
3. పట్కాయ్ బమ్ కొండలు సి. అరుణాచల్‌ప్రదేశ్
4. మికిర్ కొండలు డి. అసోం
1) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

18. కింది వాటిలో సరైనది గుర్తించండి.
1. భారతదేశంలో ఎత్తయిన పర్వత శిఖరం - గాడ్విన్ ఆస్టిన్
2. నీలగిరి పర్వతాల్లో ఎత్తయిన శిఖరం - దొడబెట్ట
3. వింధ్యా పర్వతాల్లో ఎత్తయిన పర్వత శిఖరం - అమరకంతక్
4. సాత్పురా పర్వతాల్లో ఎత్తయిన శిఖరం - ధూప్ ఘర్
1) 1, 2, 4, 5 2) 1, 2, 3, 5
3) 1, 3, 4, 5 4) పైవన్నీ సరైనవే

19. కింది వాటిలో సరైనది గుర్తించండి.
ప్రతిపాదన (ఎ) - హిమాచల్ పర్వత శ్రేణి, సతత హరిత అరణ్యాలకు, వేసవి విడిది కేంద్రాలకు ప్రసిద్ధి చెందింది
ప్రతిపాదన (బి) - హిమాచల్ పర్వతాల ఎత్తు 1000-4500 మీ. వరకు ఉంటుంది. రవాణా మార్గాలు అభివృద్ధి చెందడం వల్ల ఇది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి
1) ఎ సరైనది, బి సరికాదు
2) ఎ, బి సరైనవి
3) బి సరైనది 4) ఎ, బి సరైనవి

20. కింది వాటిలో గుల్‌మార్గ్, సోన్‌మార్గ్, పాయల్‌మార్గ్‌లు విస్తరించి ఉన్న ప్రధాన హిమాలయాలు ఏవి?
1) జమ్మూకశ్మీర్-లడఖ్‌లోని కశ్మీర్ హిమాలయాలు
2) హిమాచల్ హిమాలయాలు
3) శివాలిక్ హిమాలయాలు
4) హిమాద్రి హిమాలయాలు

21. కింది వాటిలో సరికాని జత ఏది?
1) ధౌలధార్ పర్వత శ్రేణి - హిమాచల్ ప్రదేశ్
2) పిర్ పంజల్ పర్వతశ్రేణి - లడఖ్
3) నాగటిబ్బా పర్వత శ్రేణి - ఉత్తరప్రదేశ్
4) బ్లాక్ మౌంటైన్ పర్వత శ్రేణి - భూటాన్

22. కింది వాటిలో 'పిర్ పంజల్ పర్వత శ్రేణి'కి చెందిన సరికాని అంశాన్ని గుర్తించండి.
ఎ. పిర్‌పంజల్ పర్వత శ్రేణి నిమ్ము హిమాలయాల్లో పాడవైన పర్వత శ్రేణి. ఈ శ్రేణి నైరుతి భాగాన్ని ధౌలధార్ శ్రేణి అంటారు
బి. పిర్‌పంజల్ శ్రేణిని ఖండిస్తూ కృష్ణ గంగ, జీలం, చీనాబ్, నదులు కశ్మీర్-లడఖ్‌లోకి ప్రవేశిస్తున్నాయి
సి. పిర్‌పంజల్ పర్వత శ్రేణి - హిమాద్రి శ్రేణికి మధ్య ఉన్న లోయ - కశ్మీర్ లోయ
1) ఎ 2) బి
3) సి 4) పైవేవీ కావు

23. కింది వాటిలో సరైనది గుర్తించండి.
ప్రతిపాదన (ఎ) - భారతదేశ భూలోక స్వర్గంగా పిలిచే ప్రాంతం కశ్మీర్ లోయ
ప్రతిపాదన (బి) - ఇది జీల